నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**స్వియాటెక్**

మాడ్రిడ్ ఓపెన్ మహిళల టెన్నిస్ టోర్నీ-2024ను ఇగా స్వియాటెక్ (పోలెండ్) గెలుచుకుంది. మే 5న జరిగిన ఫైనల్లో ఆమె అరినా సబలెంక (బెలారస్)ను ఓడించింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను ఆంధ్రీ రుబ్లెవ్ (రష్యా) గెలుచుకున్నాడు. మహిళల డబుల్స్ టైటిల్‌ను స్పానిష్ జోడీ సారా సోరిబ్స్, క్రిస్టినీ బుక్సా గెలుచుకుంది. పురుషుల డబుల్స్ టైటిల్‌ను జోర్డాన్ థాంప్సన్ (ఆస్ట్రేలియా), సెబాస్టియన్ కోర్డా (అమెరికా) గెలుచుకున్నారు.

nipuna
Every Wednesday Free Supplement
19 జూన్ 2024
పేజీలు 8

# స్థూల జిల్లా దేశీయోత్పత్తి అత్యధికంగా ఉన్న జిల్లాలు ఏవి?

**1. 2019-20లో తెలంగాణ భూ వినియోగం, వాటి శాతాలను జతపర్చండి.**

ఎ. అడవులు 1. 5.4
బి. నికర సాగు భూమి 2. 49.1
సి. వ్యవసాయేతర భూమి 3. 7.5
డి. బంజరు భూమి 4. 24.1

1) ఎ-4, బి-2, సి-3, డి-1
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-4, బి-2, సి-1, డి-3
4) ఎ-4, బి-3, సి-1, డి-2

**2. 2014-15 నుంచి 2021-22లో తెలంగాణలో స్థూల సాగు విస్తీర్ణం ఎంత శాతం పెరిగింది?**

1) 49 2) 50 3) 51 4) 52

**3. 2020-21కు సంబంధించి తెలంగాణలో పంటల ఉత్పత్తి, దేశంలో ఏ స్థానంలో ఉన్నదో జతపర్చండి.**

ఎ. వరి 1. 4
బి. పత్తి 2. 2
సి. ఆయిల్‌పామ్ 3. 6
4. 5

1) ఎ-2, బి-1, సి-4
2) ఎ-1, బి-2, సి-4
3) ఎ-1, బి-3, సి-2
4) ఎ-1, బి-2, సి-3

**4. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ఎ. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం వ్యవసాయ మార్కెట్ కమిటీల సంఖ్య- 194
బి. తెలంగాణ రాష్ట్రంలో 2022-23లో మొత్తం రైతు బజార్ల సంఖ్య- 41
సి. 2022-23 సంవత్సరం ఈ-నామ్ విధానం రాష్ట్రంలో అమలవుతున్న మార్కెట్ల సంఖ్య- 57

1) ఎ, బి, సి 2) బి
3) బి, సి 4) ఎ, సి

**5. కింది వాటిని జతపర్చండి.**

గ్రామం — ప్రసిద్ధి
ఎ. ములకనూరు 1. పాలు
బి. ఇబ్రహీంపూర్ 2. పరిశుభ్రత గ్రామం
సి. గంగదేవిపల్లి 3. సేంద్రీయ వ్యవసాయం
డి. నాగ సముద్రం 4. నగదురహిత లావాదేవీలు

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-4, సి-3, డి-2
3) ఎ-1, బి-3, సి-2, డి-4
4) ఎ-1, బి-4, సి-2, డి-3

**6. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ఎ. తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర వాతావరణ మండల ప్రధాన కేంద్రం జగిత్యాల (పొలాస). దీని ప్రధాన నేలలు ఎర్ర నేలలు
బి. దక్షిణ వాతావరణ మండల ప్రధాన కేంద్రం పాలెం (నాగర్ కర్నూలు). దీని ప్రధాన నేలలు నల్లరేగడి నేలలు
సి. మధ్య వాతావరణ మండల ప్రధాన కేంద్రం వరంగల్. దీని ప్రధాన నేలలు నల్లరేగడి నేలలు

1) ఎ, బి 2) బి, సి
3) ఎ 4) ఎ, బి, సి

**7. తెలంగాణ రాష్ట్రంలో తోటల పెంపకం అభివృద్ధి కోసం ఏ ప్రాంతంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేశారు?**

ఎ. జీడిమెట్ల (మేడ్చల్ జిల్లా)
బి. ములుగు (సిద్దిపేట జిల్లా)
సి. శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా)
డి. కొండనాగుల (నాగర్‌కర్నూలు)

1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఎ, బి

**8. కింది వాటిని జతపర్చండి.**

ప్రాజెక్ట్ — నది
ఎ. శ్రీరాం సాగర్ 1. గోదావరి
బి. జూరాల 2. కృష్ణా
సి. నిజాం సాగర్ 3. మంజీర

1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-1, బి-3, సి-2
3) ఎ-2, బి-1, సి-3
4) ఎ-3, బి-1, సి-2

**9. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా రేషన్ షాపులు గల మొదటి మూడు జిల్లాలు ఏవి?**

1) నల్లగొండ, రంగారెడ్డి, సంగారెడ్డి
2) నల్లగొండ, రంగారెడ్డి, నిజామాబాద్
3) నల్లగొండ, సంగారెడ్డి, రంగారెడ్డి
4) నల్లగొండ, సంగారెడ్డి, నిజామాబాద్

**10. కింది వాటిని జతపర్చండి.**

| పథకం | సంవత్సరం |
|---|---|
| ఎ. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన | 1. 2020 |
| బి. గోబర్ ధన్ యోజన | 2. 2018 |
| సి. కిసాన్ డ్రోన్ పథకం | 3. 2021 |
| | 4. 2022 |

1) ఎ-1, బి-2, సి-3 2) ఎ-1, బి-2, సి-4
3) ఎ-1, బి-4, సి-3 4) ఎ-1, బి-3, సి-4

**11. కింది వాటిలో ఏ పన్నును కేంద్రం విధిస్తుంది, రాష్ట్రం వసూలు చేస్తుంది. వినియోగం ఆ రాష్ట్ర పరిధిలో ఉంటుంది?**

1) స్టాంప్ సుంకం
2) ఆదాయ పన్ను
3) కార్పొరేషన్ పన్ను
4) భూమి శిస్తు

**12. కింది వాటిని జతపర్చండి.**

ఎ. ఫ్లోరి కల్చర్ 1. పుష్పాలు
బి. విటి కల్చర్ 2. కూరగాయలు
సి. పిసి కల్చర్ 3. చేపలు
డి. ఒలెరి కల్చర్ 4. ద్రాక్ష

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-4, సి-2, డి-3
3) ఎ-1, బి-4, సి-3, డి-2
4) ఎ-2, బి-3, సి-1, డి-4

**13. కింది వాటిని జతపర్చండి.**

ఎ. చాంపియన్స్ పోర్టల్ 1. 2020
బి. ఉద్యమిమిత్ర పోర్టల్ 2. 2017
సి. ఖాదీ గ్రామ పరిశ్రమల కమిషన్ (కేవీఐసీ) 3. 1956
4. 2019

1) ఎ-4, బి-2, సి-3
2) ఎ-1, బి-4, సి-3
3) ఎ-3, బి-4, సి-2
4) ఎ-1, బి-2, సి-3

**14. గృహ వినియోగ వ్యయ సర్వే 2022-23 ప్రకారం కింది వాటిలో ఏవి సరైనవి?**

ఎ. కేంద్ర పాలిత ప్రాంతాల్లో నెలవారీ తలసరి వ్యయం ఎక్కువగా చండీగఢ్‌లో ఉంది
బి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అత్యధిక నెలవారీ తలసరి వ్యయం ఎక్కువగా ఉన్న రాష్ట్రం- సిక్కిం
సి. పెద్ద రాష్ట్రాల్లో సగటు పట్టణ నెలవారీ తలసరి వ్యయం ఎక్కువగా ఉన్న రాష్ట్రం- తెలంగాణ

1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి 4) అన్నీ సరైనవే

**15. తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం-2023 ప్రకారం తెలంగాణలోని జిల్లాల్లో స్థూల జిల్లా దేశీయోత్పత్తి అత్యధికంగా ఉన్న మూడు జిల్లాలను గుర్తించండి?**

గ్రూప్స్ ప్రత్యేకం
ఎకానమీ

1) హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి
2) రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి
3) హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి
4) రంగారెడ్డి, సంగారెడ్డి, హైదరాబాద్

**16. 2020లో నూతన వ్యవసాయ బిల్లులకు వ్యతిరేకంగా రాజీనామా చేసిన కేంద్ర మంత్రి ఎవరు?**

1) అనుప్రియా పటేల్
2) పవిత్ర మార్గరెటా
3) సావిత్రి ఠాకూర్
4) హర్ సిమ్రత్ కౌర్ బాదల్

**17. ఎంఎస్ స్వామినాథన్ విషయంలో సరైనవి గుర్తించండి?**

ఎ. భారతదేశ హరిత విప్లవ పితామహుడు
బి. జాతీయ జనాభా విధానం-2000 రూపకర్త
సి. జాతీయ రైతుల కమిషన్‌కు 2004లో అధ్యక్షుడు

1) అన్నీ సరైనవే 2) ఎ, బి
3) బి, సి 4) ఎ, సి

**18. నూతన జాతీయ విద్యా విధానం-2022లో సరికానిది గుర్తించండి?**

ఎ. 2022 నాటికి జాతీయ ఉపాధ్యాయ ప్రమాణాల రూపకల్పన చేయాలి
బి. 2025 నాటికి మూడేండ్ల నుంచి ఆరేండ్ల వయస్సు గల వారందరికీ అక్షరాలు, అంకెలు తెలిసి ఉండాలి
సి. 2025 నాటికి కనీసం 50 శాతం మంది విద్యార్థులకు వృత్తివిద్య కోర్సుల్లో ప్రవేశం ఉండాలి
డి. 2025 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి

1) ఎ, సి 2) ఎ, డి
3) డి 4) ఎ, బి, సి

**19. నల్లబల్ల పథకాన్ని (ఆపరేషన్ బ్లాక్ బోర్డ్) ఎప్పుడు ప్రవేశ పెట్టారు?**

1) 1986 2) 1985
3) 1987 4) 1988

**20. కింది వాటిని జతపర్చండి.**

ఎ. సుకన్య సమృద్ధి యోజన 1. 2005
బి. సాక్షర భారత్ 2. 2009
సి. పఢ్‌నా లిఖ్‌నా అభియాన్ 3. 2018
డి. ఉన్నత భారత్ అభియాన్ 4. 2020
5. 2021



1) ఎ-1, బి-2, సి-3, డి-5
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-1, బి-2, సి-4, డి-3
4) ఎ-2, బి-1, సి-3, డి-4

**21. ప్రపంచ బ్యాంక్ ఇటీవల విడుదల చేసిన పేదరిక రిపోర్టులో సరైనవి గుర్తించండి?**

ఎ. 2024లో దేశంలో పేదలు 3.4 కోట్లు
బి. 2024లో గ్రామీణ పేదలు 94 శాతం ఉండగా, పట్టణ పేదలు 6 శాతం ఉన్నారు

1) ఎ, బి 2) బి
3) ఎ 4) ఏదీకాదు

**22. జాతీయ పనికి ఆహార పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రవేశ పెట్టారు?**

1) 1977 2) 2004
3) 1980 4) 2005

**23. పేదరికంపై వేసిన కమిటీలు, ఏర్పాటు చేసిన సంవత్సరాలను జతపర్చండి.**

ఎ. లక్డావాలా కమిటీ 1. 1989
బి. సురేష్ టెండూల్కర్ కమిటీ 2. 2005
సి. ఎన్‌సీ సక్సేనా కమిటీ 3. 2009
డి. రంగరాజన్ కమిటీ 4. 2012
5. 2008

1) ఎ-1, బి-2, సి-5, డి-4
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-1, బి-2, సి-3, డి-5
4) ఎ-1, బి-3, సి-2, డి-5

**24. ఇటీవల విడుదల చేసిన మానవాభివృద్ధి సూచీలో సరైనవి గుర్తించండి.**

ఎ. దీని ఇతివృత్తం- బ్రేకింగ్ ది గ్రిడ్‌లాక్
బి. మొదటి మూడు స్థానాల్లో ఉన్న దేశాలు- స్విట్జర్లాండ్, నార్వే, ఐస్‌లాండ్
సి. చివరి మూడు స్థానాల్లో ఉన్న దేశాలు- సోమాలియా, దక్షిణ సూడాన్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లికన్
డి. భారత్ స్థానం- 134

1) ఎ, బి, సి 2) ఎ, డి
3) సి, డి 4) అన్నీ సరైనవే

**25. జనతా పార్టీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అంశాల్లో సరికానిది ఏది?**

ఎ. స్వాతంత్య్రం తర్వాత నోట్ల రద్దు చేసిన తొలి ప్రభుత్వం
బి. చిన్న పరిశ్రమలకు అధిక ప్రాధాన్యం ఇచ్చిన ప్రభుత్వం
సి. పనికి ఆహార పథకాన్ని ప్రవేశ పెట్టిన ప్రభుత్వం
డి. నిరంతర ప్రణాళికలను ప్రవేశ పెట్టిన ప్రభుత్వం

1) బి, సి, డి 2) ఎ, బి, సి
3) అన్నీ సరైనవే 4) ఎ, డి

**26. సుస్థిర వ్యవసాయం కోసం జాతీయ మిషన్‌లో కింది వాటిలో ఏవి భాగాలుగా ఉన్నాయి?**

ఎ. కిసాన్ సమ్మాన్ నిధి
బి. వర్షాధార ప్రాంత అభివృద్ధి
సి. వ్యవసాయ నీటి నిర్వహణ
డి. సాయిల్ హెల్త్ మేనేజ్‌మెంట్

1) ఎ, బి, సి, డి
2) ఎ, బి, సి
3) ఎ, డి 4) బి, సి, డి

**27. కింది వాటిని జతపర్చండి.**

| ఖర్చు లేదా వసూలు | ఉదాహరణ |
|---|---|
| ఎ. రెవెన్యూ వసూలు | 1. పీఎస్‌యూల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ |
| బి. మూలధన వసూలు | 2. ప్రత్యక్ష, పరోక్ష పన్నులు |
| సి. రెవెన్యూ వ్యయం | 3. రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చే గ్రాంట్లు |

1) ఎ-3, బి-1, సి-2 2) ఎ-2, బి-1, సి-3
3) ఎ-1, బి-2, సి-3 4) ఎ-1, బి-3, సి-2

**28. పంచవర్ష ప్రణాళికలకు సంబంధించి కింది వ్యాఖ్యల్లో సరైనవి?**

ఎ. పేదరిక నిర్మూలన 5వ ప్రణాళిక ప్రధాన ఉద్దేశం
బి. స్థిరత్వంతో కూడిన వృద్ధిని సాధించడం 4వ ప్రణాళిక ప్రధాన ఉద్దేశం
సి. 7వ ప్రణాళిక ఆహారం, ఉపాధి, ఉత్పాదకతపై దృష్టి సారించింది
డి. సమ్మిళిత వృద్ధిని సాధించడం 11వ ప్రణాళిక ప్రధాన ఉద్దేశం

1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, డి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-1, | 2-3, | 3-4, | 4-1, |
| 5-4, | 6-3, | 7-4, | 8-1, |
| 9-1, | 10-2, | 11-1, | 12-3, |
| 13-4, | 14-4, | 15-2, | 16-4, |
| 17-1, | 18-3, | 19-1, | 20-3, |
| 21-1, | 22-2, | 23-2, | 24-4, |
| 25-3, | 26-4, | 27-2, | 28-1. |

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

